## అక్రమాలపై చర్యలు తీసుకోండి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 6: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఇరిగేషన్ వాటర్ బాడీస్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గ్రామ ఉపసర్పంచ్ గోశిక నర్సింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ఆట్ల మైసమ్మ కుంట చెరువులో నుంచి పోచమ్మ చెరువులోకి వెళ్లే ఎల్‌ఎఫ్‌టీని ఓ రియల్ ఎస్టేట్ సంస్థ పూర్తిగా తొలగించిందని, వర్షపు నీరు రాకుండా అడ్డుకుంటున్నదని పేర్కొన్నారు. ఈ విషయంపై మూడునెలల కిందటే సంబంధిత ఏఈ, డీఈకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు పట్టించుకోలేదని వివరించారు.

## పాఠశాలకు ఆర్థిక సాయం


ప్రధానోపాధ్యాయురాలికి నగదు అందజేస్తున్న సమద్

యాచారం, నవంబర్6: మండలంలోని చింతపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నల్లవెల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మహ్మద్ సమద్ రూ.10 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి సోమవారం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు తనవంతు సాయం చేయాలనే తపనతోనే చిన్న సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి, ఉపాధ్యాయులు సాబేర్, సురేశ్, భాగ్యాజ్యోతి, సుజాత, అరుణ తదితరులున్నారు.

## 'కడెంపల్లి' చేరికతో కొత్త జోష్


కడెంపల్లికి మద్దతుగా కార్యకర్తలతో జన సంద్రమైన కొత్తూరు (ఫైల్)

కొత్తూరు, నవంబర్ 6: కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో కారు జెట్ స్పీడుతో దూసుకెళ్తున్నది. టీపీసీసీ మెంబర్ కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ కౌన్సిలర్లు మాదారం నర్సింహాగౌడ్, సోమ్లా నాయక్, అనితా శ్రీనివాస్‌గౌడ్, మాధవీ గోపాల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మాధారం కృష్ణ, మెహ్రాజ్, నాయకులు యాదయ్య, రాజు, వీరమోని వెంకటేశ్, వీరమోని శ్రీను, జనార్దన్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, యాసీన్, వంశీ, శ్రీశైలం, కిరణ్‌రెడ్డి, వంశీగౌడ్ తదితరులు ఆదివారం కేటీఆర్ షాద్‌నగర్ రోడ్‌షో సందర్భంగా బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరి చేరికతో బీఆర్‌ఎస్‌కు కొత్త ఊపు వచ్చింది. ఇటు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్, అటు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ వర్గం మొత్తం బీఆర్‌ఎస్‌కే పనిచేస్తుండటంతో బీఆర్‌ఎస్ కొత్తూరు ఎదురుండదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

### కాంగ్రెస్ కకావికలం


కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో కాంగ్రెస్‌కు బలమైన వర్గం అండదండలు ఉన్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో కూడా మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 5 వార్డులు గెలుచుకొని తన ప్రతాపాన్ని చూపింది. ఐదుగురిలో ఇప్పుడు ఏకంగా నలుగురు కౌన్సిలర్లు మాదారం నర్సింహాగౌడ్, సోమ్లా నాయక్, అనిత, మాధవి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మండల పరిధిలోని తీగాపూర్‌కు చెందని కాంగ్రెస్ ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి కూడా నిన్న బీఆర్‌ఎస్‌లో చేరారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా కొత్తూరు మండలంలో బలమైన ఓటు బ్యాంకు ఉంది. జగన్మోహన్‌రెడ్డి ప్రభావం మండల వ్యాప్తంగా ఉండనున్నది. దీనివల్ల కొత్తూరు మండలంలో కూడా బీఆర్‌ఎస్ హవా కొనసాగనున్నది. వీరితో పాటు టీడీపీకి చెందిన ఎంపీటీసీ జంగగళ్ల కృష్ణయ్య కూడా బీఆర్‌ఎస్‌లో చేరారు.

### డబుల్ మెజార్టీతో గెలిపిస్తాం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీని ఈ సారి డబుల్ చేస్తాం. అందుకు స్థానికంగా ఉన్న బీఆర్‌ఎస్ నాయకులను కలుపుకొని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అంజయ్యయాదవ్ తిరిగి గెలిస్తేనే కొత్తూరు మున్సిపాలిటీ, మండలం మరింత అభివృద్ధి చెందుతుదనే విషయాన్ని ప్రజలకు వివరిస్తాం.

– కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్


ఆదిబట్లలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళమ్మ తదితరులు


యాచారం : నందివనపర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు రాజూనాయక్, శేఖర్‌రెడ్డి తదితరులు

# ఇంటింటికీ తిరుగుతూ..

- పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓటు అడుగుతున్న గులాబీ శ్రేణులు
- ప్రచారానికి విశేష స్పందన


ఇబ్రహీంపట్నం : మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ యాదగిరి తదితరులు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 6 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, మరోసారి బీఆర్‌ఎస్‌కు అవకాశం కల్పిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందటం ఖాయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జోరుగా ప్రచారం

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో యువకులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా కదులుతున్నారు. సోమవారం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో సహకార సంఘం చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయపోల్ గ్రామంలో సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీశైలం ఆధ్వర్యంలో, పోల్కంపల్లిలో ఎంపీటీసీ చెరుకూరి మంగ, సర్పంచ్ ఆండాళు, నాగన్‌పల్లిలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పగిడిమర్రి జంగయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కొహెడలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం

తుర్కయాంజాల్ : ఇబ్రహీంపట్నం నియోజకరవ్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయమని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రైతు బంధు కో ఆర్డినేటర్ కందాళ బలదేవరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి కొహెడ 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు,మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. అదేవిధంగా 21వ వార్డులో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం నరసింహ, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, బూత్ ఇన్‌చార్జీలు కందాళ బిందు రంగారెడ్డి, సామ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### జోరుపెంచిన బీఆర్‌ఎస్ ప్రచారం

యాచారం : మండలంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ శాఖల ఆధ్వర్యంలో బూత్ స్థాయిల వారీగా నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఇంటింటికీ పంచుతూ ప్రచారం చేస్తున్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బిలకంటి శేఖర్‌రెడ్డి, రాజు, గోవర్ధన్‌రెడ్డి, మారోజు శ్రీనివాస్, మహ్మద్ ఖాజు, మక్కపల్లి స్వరూప, బోడ కృష్ణ, దోస మహేశ్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మంచాల :** నోముల, కొర్రవానితండా, సత్తితండా గ్రామాల్లో ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం కోసం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చింతకింది చక్రపాణి, చింతకింది వీరేశం, గంట విజయ్, బాల్‌రెడ్డి, జంగయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఆదిబట్ల :** ఆదిబట్ల గ్రామంలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కళమ్మ అన్నారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బండ రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిన్నరావిరాల గ్రామంలో..

అబ్దుల్లాపూర్‌మెట్ : ప్రచారంలో భాగంగా చిన్నరావిరాల గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొత్త కిషన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కోట వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తు పై ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో లెక్కల విఠల్‌రెడ్డి, పూజారి చక్రవర్తిగౌడ్, కొలన్ శేఖర్‌రెడ్డి, సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, అబ్బవతి బసవయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.


చిన్నరావిరాల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండల నాయకులు


ఇబ్రహీంపట్నం రూరల్ : దండుమైలారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సహకారసంఘం చైర్మన్ బిట్ల వెంకట్‌రెడ్డి


మంచాల : నోములలో ప్రచారం చేస్తున్న నాయకులు